31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 18 జనవరి 2026 | పేజీలు : 8


## జిల్లాలో మున్సిపాలిటీలకు రిజర్వేషన్లు ఖరారు

◆వెల్లడించిన జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్




**చురకలు ప్రతినిధి,జగిత్యాల, జనవరి 17 :** జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలకు సంబంధించిన ఎన్నికల రిజర్వేషన్ల కార్యక్రమాన్ని శనివారం జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా రిజర్వేషన్ల కార్యక్రమం నిర్వహించారు. దీనిప్రకారం కౌన్సిలర్ పదవులకు రిజర్వేషన్లు ఎస్టీ, ఎస్సీ,బీసీ,జనరల్ కేటగిరీల వారిగా ఖరారు చేశారు. అనంతరం మహిళలకు కేటాయించిన రిజర్వేషన్లను డ్రా పద్ధతి ద్వారా ఖరారు చేశారు.జిల్లాలోని జగిత్యాల మున్సిపాలిటీ చైర్మన్ పదవి బిసి మహిళకు రిజర్వ్ చేయగా, కోరుట్ల మున్సిపాలిటి చైర్మన్ పదవి ఓసి మహిళకు, మెట్పల్లి మున్సిపాలిటి చైర్మన్ పదవి ఓసి జనరల్, రాయికల్ మున్సిపాలిటీ చైర్మన్ పదవి ఓసి జనరల్, ధర్మపురి మున్సిపాలిటీ చైర్మన్ పదవి ఓసి మహిళకు రిజర్వ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, మున్సిపల్ కమిషనర్లు, ప్రత్యేక అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# టికెట్లు ఎవరికో...?



- టిక్కెట్లు మాకే వస్తాయంటూ ఎవరి ప్రచారం వారిదే
- పార్టీ జెండా మోసిన వారికే టిక్కెట్లు అంటున్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి
- తమకే టిక్కెట్లు వస్తాయంటున్న ఎమ్మెల్యే సంజయ్ వర్గీయులు
- కాంగ్రెస్ పార్టీలో టిక్కెట్ల లొల్లి సతమతమవుతున్న కార్యకర్తలు

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 17:** త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల పోరులో జగిత్యాల నియోజకవర్గంలోని జగిత్యాల, రాయికల్ మున్సిపాలిటీల్లో ఇప్పటికే రాజకీయాలు జోరందుకున్నాయి. ఓవైపు అధికార యంత్రాంగం వార్డుల, చైర్మన్ల రిజర్వేషన్లు ఖరారు చేయడంలో నిమగ్నమై ఉండగా, కౌన్సిలర్, చైర్మన్ పదవుల ఆశావాహుల్లో అధికార కాంగ్రెస్ పార్టీ టిక్కెట్లు ఎవరికి వస్తాయోనని నియోజకవర్గంలో చర్చ నడుస్తుంది. ఇటీవలే రాష్ట్రంలో జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ మెజార్టీ స్థానాలు కైవసం చేసుకొని, అదే ఊపులో మున్సిపాలిటీ ఎన్నికల్లో సైతం సత్తా చాటాలని చూస్తున్న తరుణంలో జగిత్యాల నియోజకవర్గంలో టిక్కెట్ల పంపకం పార్టీ అధినాయకత్వానికి పెద్ద తలనొప్పిగా మారనుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**టికెట్లు మాకే వస్తాయంటూ ఎవరి ప్రచారం వారిదే...**

జగిత్యాల నియోజకవర్గంలోని జగిత్యాల, రాయికల్ మున్సిపాలిటీల్లో సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి వర్గీయులు తమ వర్గానికే టిక్కెట్లు వస్తాయని, తాము గత పదేళ్లుగా పార్టీ అధికారంలో లేకున్నా పార్టీని నమ్ముకొని పార్టీ జెండాను మోశామని ఈ ఎన్నికల్లో తమకే పార్టీ అధినాయకత్వం టిక్కెట్లు కేటాయిస్తుందని ప్రచారం చేసుకుంటున్నారు. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డితో కలసి పని చేస్తున్న జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ తన వర్గీయులకే ఈ -2లో

## డిప్యూటి సీఎం భట్టి పర్యటనను విజయవంతం చేయాలి

◆రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణకుమార్

◆ధర్మపురిలో డిప్యూటి సీఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన



**చురకలు విలేకరి,ధర్మపురి,జనవరి 17 :** తెలంగాణ డిప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్క ధర్మపురి పర్యటనను విజయవంతం చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్కుమార్ అన్నారు.శనివారం ధర్మపురి పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో డిప్యూటి సీఎం భట్టి పర్యటన ఏర్పాట్లను అధికారులతో కలసి ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ధర్మపురి మండలానికి రానున్నారని తెలిపారు. ఆయన పర్యటనలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ధర్మపురి ప్రాంతంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిందని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా రూ.200 కోట్లతో యంగ్ ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం, గోదావరి నది కలుషితం కాకుండా 17 కోట్ల రూపాయలతో సివరేజ్ ప్లాంట్ ఏర్పాటు శంకుస్థాపన చేయడం జరుగుతుంది.టిఎస్ఐడి ద్వారా రూ.15 కోట్ల ద్వారా ధర్మపురి పట్టణంలో అనేక పనులు చేశామని, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్ల మార్పు, కొత్త స్తంభాల ఏర్పాట్లకు రూ.4 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు.ధర్మపురి పట్టణంలోని 2లో

## స్పీడ్ బ్రేకర్ల మోత... ప్రయాణికులకు శిక్ష

◆భద్రతా చర్యలా? ప్రయాణికులపై ప్రయోగమా?

(కాలగిరి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్)



జగిత్యాల జిల్లాలో స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు ఇప్పుడు ప్రజా భద్రత కంటే ప్రయాణికుల ఆరోగ్యానికే ప్రమాదంగా మారుతోందన్న ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా జగిత్యాల జిల్లా కేంద్రం నుంచి మేడిపల్లి మండల కేంద్రం వరకు కేవలం 10 కిలోమీటర్ల దూరంలోనే దాదాపు 30 స్పీడ్ బ్రేకర్లు ఉండటం ప్రయాణికులకు నిత్య నరకంగా మారిందని వాహనదారులు, ప్రజలు వాపోతున్నారు.స్పీడ్ బ్రేకర్లు ప్రమాదాలను తగ్గించేందుకు ఉద్దేశించినవే. కానీ వాటి సంఖ్య, ఎత్తు, ప్రమాణాలు సరిగా పాటించకుండా విచ్చలవిడిగా ఏర్పాటు చేయడం వల్ల ప్రయాణికులు నడుము నొప్పులు, మెడ నొప్పులు, వెన్నెముక సమస్యలకు గురవుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, ఆటో ప్రయాణికులు, బస్సుల్లో ప్రయాణించే వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. “ఒక్కో స్పీడ్ బ్రేకర్ దాటినప్పుడు శరీరం మొత్తం ఒక్కసారిగా కుదుపుకు లోనవుతోంది” అని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధిక సంఖ్యలో, ప్రమాణాలకు మించిన ఎత్తుతో ఉన్న స్పీడ్ బ్రేకర్ల వల్ల వాహనాల సస్పెన్షన్, షాక్స్, టైర్లు,చాసిస్ దెబ్బతింటున్నాయని మెకానిక్‌లు చెబుతున్నారు. దీని వల్ల వాహనదారులపై అనవసర ఆర్థిక భారం పడుతోంది. 2లో

## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**-మెట్‌పల్లి సీఐ అనిల్**



**చురకలు విలేకరి,మెట్‌పల్లి, జనవరి 17 :** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మెట్ పల్లి సీఐ అనిల్ అన్నారు. శనివారం మెట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆత్మనగర్ లో అరైవ్..ఆలైవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మహిళల రక్షణ, రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ అనిల్, ఎస్ఐ కిరణ్ కుమార్లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, ద్విచక్రవాహనాలు నడుపుతున్న సమయంలో హెల్మెట్ ధరించాలని, సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దని, మద్యం సేవించి వాహనాలు నడపడం నేరమన్నారు. మహిళల రక్షణకు చర్యలు తీసుకుంటున్నామని, ఎలాంటి ఆపద వచ్చిన డయల్ 100కు ఫోన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కోరుట్ల మున్సిపాలిటీ రిజర్వేషన్ల ఖరారు



**చురకలు ప్రతినిధి,కోరుట్ల,జనవరి 17 :** మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం శనివారం రిజర్వేషన్లను ఖరారు చేసింది.కోరుట్ల మున్సిపల్ చైర్మన్ పదవి జనరల్ మహిళకు కేటాయించి,వివిధ వార్డుల రిజర్వేషన్లను ప్రకటించారు.పట్టణంలోని 33 వార్డుల్లో 8,11, 18, 19, 20, 23, 30, 32 వార్డులను జనరల్ కు, రిజర్వ్ , 1, 5, 6, 9, 10, 22, 24, 26, 29 లను జనరల్ మహిళలకు. 12, 15, 17, 27, 28, 31 21 బీసీ జనరల్ కు, 2, 13, 14, 21, 25, 33లను బిసి మహిళలకు కేటాయించారు. 3, 16వ వార్డులను ఎస్సీ జనరలు, 4వ వార్డును ఎస్సీ మహిళకు, 7వ వార్డును ఎస్టీ జనరల్ కు కేటాయించారు.

## డిప్యూటి సీఎం భట్టి పర్యటనను విజయవంతం చేయాలి



**మొదటి పేజీ తరువాయి...**అన్ని కుల సంఘ భవనాల నిర్మాణానికి రూ.2 కోట్ల నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఇప్పటికే అనేక అభివృద్ధి పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి ధర్మపురి నియోజకవర్గ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్పీడ్ బ్రేకర్ల మోత.. ప్రయాణికులకు శిక్ష

**మొదటి పేజీ తరువాయి...** ముఖ్యంగా రోజూ ప్రయాణించే ఉద్యోగులు, వ్యాపారులు ఈ సమస్యను తీవ్రంగా ఎదుర్కొంటున్నారు. స్పీడ్ తగ్గించాల్సిన చోటే ప్రమాదాలు పెరుగుతున్నాయన్నది మరో కీలక అంశం. స్పీడ్ బ్రేకర్ అకస్మాత్తుగా ఎదురవ్వడంతో ముందు వాహనం ఒక్కసారిగా బ్రేక్ వేస్తే వెనుక వాహనాలు ఢీకొనే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. జగిత్యాల నుంచి కరీంనగర్, నిజామాబాద్, ధర్మపురి మార్గాల్లో అనవసరంగా ఎక్కువగా స్పీడ్ బ్రేకర్లు ఉండటం వల్ల ఈ ప్రమాదాల ముప్పు మరింత పెరిగిందని ప్రయాణికులు చెబుతున్నారు. జగిత్యాల పట్టణ పరిధిలోనూ అనేక చోట్ల స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం వల్ల ట్రాఫిక్ అస్తవ్యస్తంగా మారుతోంది.



పాఠశాలలు, ఆసుపత్రులు, జనసాంద్రత ఉన్న ప్రాంతాల్లో ప్రమాణాలతో కూడిన స్పీడ్ కంట్రోల్ అవసరమే. కానీ ప్రతి వీధిలో, ప్రతి మలుపులో బ్రేకర్లు పెట్టడం వల్ల ప్రయాణమే శిక్షగా మారిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవలే జిల్లా కలెక్టర్‌ను కలిసిన పలువురు ప్రజాప్రతినిధులు, వాహనదారులు స్పీడ్ బ్రేకర్ల సంఖ్యను తగ్గించాలని, ప్రమాణాలకు అనుగుణంగా పునఃపరిశీలన చేయాలని వినతిపత్రం అందజేశారు. ఇది ప్రజల ఆవేదనకు ప్రతీకగా నిలుస్తోంది. భద్రతా చర్యల పేరుతో ప్రజల ఆరోగ్యం, ఆర్థిక భారం, ప్రమాదాల ముప్పును విస్మరించరాదు.స్పీడ్ బ్రేకర్లు అవసరం లేనివి కావు. కానీ అవి ఎక్కడ, ఎంత, ఎలా అన్న ప్రశ్నలకు సమాధానం ఉండాలి. రహదారి భద్రత నిపుణుల సూచనలు మేరకు ప్రమాణాలు పాటిస్తూ, అవసరమైన చోట మాత్రమే, సరైన ఎత్తుతో, స్పష్టమైన సైన్‌బోర్డులు, రిఫ్లెక్టర్లు ఏర్పాటు చేయాలి. ప్రత్యామ్నాయంగా రంబుల్ స్ట్రిప్స్, ట్రాఫిక్ క్యాల్మింగ్ డిజైన్లు, స్పీడ్ కెమెరాలు వంటి ఆధునిక మార్గాలను కూడా పరిశీలించాలి. ప్రజల ప్రయాణం సాఫీగా, సురక్షితంగా ఉండాలంటే, భద్రత పేరుతో భారం కాకుండా, శాస్త్రీయమైన నిర్ణయాలు తీసుకోవడం తప్పనిసరి. జగిత్యాల జిల్లాలోని ఈ సమస్యపై తక్షణమే సమగ్ర సమీక్ష చేసి, ప్రజలకు ఊరట కలిగించే చర్యలు చేపట్టాల్సిన బాధ్యత రోడ్డు, రవాణా శాఖ అధికారులపై ఉంది.

# కొత్తగట్టు మత్స్య గిరీంద్రుని జాతరకు విస్తృత ఏర్పాట్లు





(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్)

శంకరపట్నం మండలం కొత్తగట్టులోని ప్రసిద్ధ, చారిత్రక శ్రీ మత్స్య గిరీంద్ర స్వామి దేవాలయంలో జనవరి 25 నుండి ఫిబ్రవరి 2 వరకు జరిగే జాతరకు విస్తృత ఏర్పాట్లు చేయాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశించారు. శనివారం అయన ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. దేవాలయంలో అయన మత్స్య గిరీంద్రుని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం జాతర, బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. జాతర విజయవంతం చేసేందుకు పోలీసు, రెవెన్యూ, దేవాదాయ, వైద్య, ఫైర్ తదితర శాఖల అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. చుట్టుపక్కల గ్రామాల నుండి వేలాది మంది జాతరకు వస్తారని అయన తెలిపారు. జనవరి 25 నుండి జరిగే అధ్యయనోత్సవం, 29న స్వామివారి కళ్యాణం, 1 న పౌర్ణమి సందర్భంగా ముఖ్య జాతర, 2 న నాకబలి, పుష్పయాగం కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఆలయ కమిటీ అందరిని సమన్వయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కోరం రాజిరెడ్డి, డైరెక్టర్లు రామగిరి తిరుమల, ఎడ్ల తిరుపతి, కత్తెరమళ్ళ రత్నం, మొక్కిరాల లక్ష్మణ్ రావు, తాడిచర్ల తిరుపతి, అర్చకులు శేషం మురళీధరాచార్యులు, మాధవాచార్యులు, శేషాచార్యులు భాస్కరాచార్యులు, సిబ్బంది పప్పు సుభద్ర, నల్ల జితేందర్ రెడ్డి, మాడ నారాయణ రెడ్డి, గరిగె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# టిక్కెట్లు ఎవరికో....?

**మొదటి పేజీ తరువాయి....** మున్సిపల్ ఎన్నికల్లో టిక్కెట్లు వస్తాయని చెప్పుకుంటున్నారు.

**పార్టీ జెండా మోసిన వాళ్లకే టిక్కెట్లు....**

చర్చనీయాంశంగా మారిన మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి వ్యాఖ్యలు... అభివృద్ధి పేరుతో పదేళ్ల పాటు రాజ్యం చేసిన నాయకులు మళ్లీ అధికారంలోకి ఉన్న కాంగ్రెస్ పార్టీలోకి చేరి తను రాజ్యం నడిపించుకోవాలని చూస్తున్నారని, గత పదేళ్లుగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకున్నా పార్టీ కోసం కష్ట, నష్టాలను ఓర్చి పార్టీ జెండా మోసిన కార్యకర్తలకే కాంగ్రెస్ అధిష్టానం టికెట్లు కేటాయిస్తుందని వ్యాఖ్యనించారు. వలసవాదులు మళ్లీ అభివృద్ధి ముసుగులో రాజ్యం ఏలాలని చూస్తున్నారని, అటువంటివారికి టికెట్ల ఇచ్చే ప్రసక్తే లేదని, టికెట్ల అంశాన్ని టిసిసిసి ఇన్చార్జి, టిపిసిసి అధ్యక్షుడి దృష్టికి తీసుకెళ్తానన్నారు.

**కాంగ్రెస్ పార్టీలో టికెట్ల లొల్లి....**

సతమతమవుతున్న కార్యకర్తలు.... మున్సిపల్ ఎన్నికల వేళ అధికార పార్టీ టికెట్ల కోసం ఆశావాహులు క్యూ కడుతున్నారు. జగిత్యాల నియోజకవర్గంలోని జగిత్యాల, రాయికల్లో మాత్రం పరిస్థితి మరోలా ఉంది. సీనియర్ నేత, మాజీ మంత్రి జీవన్ రెడ్డి పార్టీ జెండా మోసిన వారికే టికెట్లు వస్తాయని, జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ తన వర్గానికే టికెట్లు వస్తాయని చెబుతుండటంతో టికెట్లు ఎవరికి వస్తాయోనని కాంగ్రెస్ కార్యకర్తలు ఆయోమయానికి గురవుతున్నారు.జగిత్యాల మున్సిపాలిటీలోని 50 వార్డుల్లో, రాయికల్ మున్సిపాలిటీలోని 12 వార్డుల్లో ఎవరికి టిక్కెట్లు వస్తాయో, పార్టీ అధిష్టానం ఎవరి వైపు మొగ్గు చూపుతుందో వేచి చూడాలి.

# గృహ జ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-16వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బలిజ రాజారెడ్డి**



**చురకలు ప్రతినిధి కోరుట్ల జనవరి 17 :** కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల కోసం అమలు చేస్తున్న గృహ జ్యోతి పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకో వాలని కోరుట్ల పట్టణం 16వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బలిజ రాజారెడ్డి పిలుపు నిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన అనంతరం నెలకు 200 యూనిట్ల వరకు విద్యుత్ వినియోగం ఉన్న కుటుంబాలకు గృహ జ్యోతి పథకం కింద కరెంటు బిల్లును పూర్తిగా మాఫీ చేసి ఉచితంగా విద్యుత్ అందిస్తున్నట్లు ఆయన తెలిపారు అర్హులై ఉండి ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోని వారు ఇప్పటికీ దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు శ్రీ ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి దేవాలయ మాజీ చైర్మన్ జువ్వాడి కృష్ణారావుల సహకారం తో అర్హులందరికీ ఉచిత విద్యుత్ అందేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు ఉచిత విద్యుత్ వినియోగదారులకు శుభాకాంక్షలు తెలుపుతూ రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేస్తున్న శుభాకాంక్షల పత్రాల ను శనివారం విద్యుత్ అధికారులు వినియోగ దారులకు అందజేశారు అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి  ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు జిల్లా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జువ్వాడి నర్సింగరావు జువ్వాడి కృష్ణారావులకు బలిజ రాజారెడ్డి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటుతుంది

**-కాంగ్రెస్‌కు ధనబలం ఉంటే... బిఆర్ఎస్‌కు ప్రజాబలం ఉంది**
**-మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 17 :** త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటుతుందని, కాంగ్రెస్ కు ధనబలం ఉంటే... బిఆర్ఎస్ కు ప్రజాబలం ఉందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అధ్యక్షతన మున్సిపాలిటీల ఎన్నికల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలు, చేసిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి పనులు ప్రజల మనస్సులో ఉన్నాయని, మున్సిపాలిటీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి ధన బలం, అధికార బలం ఉంటే బిఆర్ఎస్కు ప్రజా బలం ఉందన్నారు. పార్టీ మారిన వారి గురించి బాధపడాల్సిన అవసరం లేదని, బిఆర్ఎస్ పార్టీ ఉద్యమ పార్టీ అని, ఇలాంటి ఓడిదుడుకులు చూసిన పార్టీ అని గుర్తు చేశారు. 2016లో జగిత్యాలను మాజీ సీఎం కేసిఆర్ జిల్లాగా ఏర్పాటు చేశారని, బిఆర్ఎస్ హయాంలో మెడికల్ కాలేజి, ఇతర మౌళిక వసతులు కల్పించారన్నారు. జగిత్యాల జిల్లాలో మున్సిపల్ ఎన్నికల్లో అన్ని మున్సిపాలిటీల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించడానికి కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని, మున్సిపాలిటీ విజయాలను కేసిఆర్ కు బహుమతిగా సమర్పించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్, ఎమ్మెల్సీ ఎల్.రమణ, మాజీ మంత్రి గోడిసెల రాజేశం గౌడ్, మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్, రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు ఓరుగంటి రమణరావు, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ హరి చరణ్ రావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బాలసదన్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు



**చురకలు విలేకరి, జగిత్యాల, జనవరి 17 :** జగిత్యాల పట్టణంలోని బాలసదన్లో శనివారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహిం చారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ వెంకట్ మల్లిక్ సుబ్రహ్మణ్య శర్మ విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి విద్య,ఆరోగ్య స్థితిగతులను తెలుసుకున్నారు.కల్లెడ గ్రామానికి చెందిన ముగ్గురు విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడి వారి బాగోగులు, చదువు గురించి వివరాలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ కె.చంద్ర మోహన్,అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ రాచకొండ విజయ్ కృష్ణ, సిహెచ్. అనురాధ, బాలసదన్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# ఫుడ్ సెప్టీ ఇన్స్పెక్టర్ తనిఖీలు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 17 :** జగిత్యాల పట్టణంలో హెూం మేడ్ పేరుతో వినియోగదారు లను మోసం చేస్తున్న ఘటన బయట పడగా,ఫుడ్ సెప్టీ అధికారులు స్పందిం చారు.శుక్రవారం ఓ వినియోగదారుడిని హెూం మేడ్ పేరుతో ఓ కంపెనికి చెందిన తొక్కును అధిక ధరకు విక్ర యించారని,దీంతో తాను మోసపోయా నని గ్రహించి సదరు వినియోగదారుడు ఫుడ్ సెప్టీ అధికారులకు ఫిర్యాదు చేశారు. శనివారం పట్టణంలోని రాజు స్వీట్స్ అండ్ హెూంఫుడ్స్‌లో తనిఖీలు నిర్వహించి,దుకాణంలో నిల్వ చేసిన పలు పదార్థాలను శాంపుల్‌గా సేకరిం చారు.ఈ సందర్భంగా ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష మాట్లాడుతూ ఇంట్లో తయారైన వస్తువులైనా సరే వాటిపై మ్యానుఫ్యాక్చ రింగ్ డేట్, ఎక్స్పైరీ డేట్ తప్పనిసరిగా ఉండాలన్నారు. ఇవి లేవన్న కారణంగా షాపుదారునికి నోటీస్ జారీ చేసినట్లు తెలిపారు. మూడు రోజుల్లో వివరణ ఇవ్వకపోతే తదుపరి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ప్రొసీడింగ్ పత్రాలు అందజేసిన కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్



**చురకలు ప్రతినిధి కోరుట్ల జనవరి 17 :** కోరుట్ల పట్టణంలోని బార్ అసోసి యేషన్ భవనంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో పలు అభివృద్ధి పనుల నిమిత్తం బీఆర్ఎస్ పార్టీ రాజ్యసభ సభ్యులు కే.ఆర్.సురేష్ రెడ్డి సహకారంతో మంజూరైన 1,50,000/-(ఒక లక్ష యాభై వేల రూపాయలు) విలువ గల ప్రొసీడింగ్ పత్రాలను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ బార్ అసోసియేషన్ సభ్యులకు అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ న్యాయవాదుల సౌకర్యార్థం బార్ అసోసియేషన్ అభివృద్ధికి అవసరమైన అన్ని విధాలా సహకారం అందిస్తామని తెలిపారు.బార్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేకు,రాజ్యసభ సభ్యులు కే.ఆర్.సురేష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# ధర్మపురి మున్సిపల్ చైర్మన్ జనరల్ మహిళ



**చురకలు విలేకరి,ధర్మపురి,జనవరి 17 :** ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ జనరల్ మహిళకు కేటాయించారు. ధర్మపురి పట్టణంలో 15 వార్డు లకు మొత్తం 13988 మంది ఓటర్లు ఉండగా, అందులో 7284 మహిళా ఓటర్లు, 6701 పురుషులు, ఇతరులు 3 ఉన్నారు. వార్డుల వారీగా రిజర్వేషన్ వివరాలు ఇలా ఉన్నాయి. 1వ వార్డు జనరల్,2వ వార్డు జనరల్ మహిళా, 3 వ వార్డు జనరల్, 4 వ వార్డు బీసీ జనరల్,5వ వార్డు బీసీ మహిషి వార్డు జనరల్ మహిళా, 10వ వార్డు బీసీ జనరల్, 11 వ వార్డు జనరల్ మహిళా, 12వ వార్డు జనరల్ మహిళా, 13 వ వార్డు జనరల్ జనరల్, 14 వ వార్డు బీసీ మహిళా, మహిళా, 6వ వార్డు ఎస్సీ జనరల్, 7 వ 7 వ వార్డు ఎస్టీ జనరల్, 8వ వార్డు ఎస్సీ మహిళా, 9వ 15 వార్డు జనరల్ గా కేటాయింపు చేశారు. ఆశావాహులు ఇప్పటికే వార్డులలో సోషల్ మీడియా ద్వారా ప్రచారం ప్రారంభించారు.

# హెూంగార్డు కొమురయ్యకు ఆత్మీయ వీడ్కోలు




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 17 :** పోలీస్ శాఖలో 35 ఏళ్లుగా విధులు నిర్వర్తించి పదవి విరమణ పొందుతున్న హెూంగార్డు కోమురయ్యను శనివారం రిజర్వ్ ఇన్స్పెక్టర్ సైదులు జిల్లా పోలీస్ కార్యాలయంలో శాలువతో సన్మానించి జ్ఞాపికను అందించారు. ఈ సందర్భంగా ఆర్ఐ సైదులు మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా పోలీస్ శాఖలో విధులు నిర్వర్తించిన కొమురయ్య సేవలు మరువలేనివని, పదవి విరమణ అనంతరం కుటుంబసభ్యులతో ఆనందంగా భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ భీమ్ రావు, కానిస్టేబుల్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఊహించని విధంగా పురపాలక రిజర్వేషన్లు

**-ఆశావాహుల్లో నిరాశ ...**
**రాయికల్ చైర్మన్ జనరల్...**




**చురకలు విలేకరి,రాయికల్,జనవరి 17 :** రాయికల్ పురపాలక బరిలో పోటీలో ఉండాలనుకున్న కొందరి అభ్యర్థుల ఆశలపై రిజర్వేషన్ లు నీళ్లు చల్లినట్లయ్యింది. రాయికల్ మున్సిపల్ బరిలో మాజీ కౌన్సిలర్లుతో పాటుగా మరికొంతమంది ఆశవాహులైన అభ్యర్థులు పోటీ చేయడానికి ప్రక్క ప్రణాళికలు సిద్ధంచేసుకున్నారు.ఎవరు ఊహించని విధంగా వార్డుల వారిగా రిజర్వేషన్లు రావడంతో కొంత మంది పోటీ చేసే అభ్యర్థులు నిరాశకు లోనయ్యారు.

**రాయికల్ పుర పరిధిలో వార్డుల వారీగా రిజర్వేషన్లు**

1 వ వార్డు బీసీ మహిళ,2 వ వార్డు బీసీ జనరల్,3 వ వార్డు ఎస్టీ జనరల్,4వ వార్డు జనరల్ మహిళ,5వ వార్డు జనరల్ మహిళ,6వ వార్డు బీసీ మహిళ,7వ వార్డు బీసీ జనరల్, 8వ వార్డు జనరల్,9 వ వార్డు జనరల్ మహిళ ,10 వ వార్డు జనరల్ మహిళ,11 వ వార్డు ఎస్సీ జనరల్,12 వ వార్డు జనరల్ రిజర్వేషన్లు కాగా చైర్మన్ జనరల్ కేటగిరి వచ్చింది. మున్సిపల్ చైర్మన్ జనరల్ కావడంతో చైర్మన్ రేసుల్లో ఆశావాహుల సంఖ్య పెరిగింది.రిజర్వేషన్లు ఖరారు కావడంతో చైర్మన్ బరిలో నిలిచిన అభ్యర్థులు వార్డుల వారిగా పార్టీ అభ్యర్థుల వివరాలను సేకరిస్తున్నారు.గతంలో మున్సిపల్ చైర్మన్ బీసీ కావడంతో చైర్మన్ ఎన్నిక పోటీ తీవ్రత నా మాత్రం అయింది.ప్రస్తుతం జనరల్ కావడంతో ఆశవాహులు పావులు కదుపుతున్నాను. అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు మున్సిపల్ పై కాంగ్రెస్ జండా ఎగరవేస్తామని దీమా వ్యక్తం చేయగా బిఆర్ఎస్, బిజెపి పార్టీ మెజార్టీ సీట్లు సాధిస్తామని ఆశాభవ వ్యక్తం చేశారు.

# 99టీవీ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే

**చురకలు విలేకరి, జగిత్యాల, జనవరి 17 :** జగిత్యాల ఎమ్మెల్యే పార్టీ కార్యాలయంలో 2026 నూతన సంవత్సర 99 టీవీ క్యాలెండర్ ను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజల గొంతుకగా నిలుస్తున్న 99టీవీ ద్వారా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. 99టీవీ వార్తల సేకరణలో నిజాయతీగా ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య బలమైన అనుసంధాన కర్తగా పని చేస్తుందని ప్రశంసించారు.99 టీవీ యాజమాన్యా నికి, సిబ్బందికి, జగిత్యాల నియోజక



వర్గం ప్రజలకు, పార్టీ శ్రేణులకు నూతన సంవత్సర, భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.99 టీవీ ఇంకా ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 99టీవి రిపోర్టర్ మోసిక్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ ఇమ్రాన్, సీనియర్ జర్నలిస్ట్ టీవీ సూర్యం, టి. యు.డబ్ల్యూ జె, ఐజేయు జిల్లా ఉపాధ్యక్షుడు హైదర్ అలీ, హరి, పాత్రికేయులు, మీడియా ప్రతినిధులు రాజేశ్, హరీశ్, రాజిరెడ్డి, నరేశ్, మహేశ్, సంతోశ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడ్వాల జ్యోతి లక్ష్మణ్, రాజ్ కుమార్, బాలే శంకర్, నజీమ్, నఫీసియా మజీద్ అధ్యక్షుడు అబ్దుల్ రజాక్ ఖురేషి తదితరులు పాల్గొన్నారు.

## కోటేశ్వర స్వామి ఆలయంలో
# అన్నప్రసాద వితరణ



**చురకలు,విలేఖరి,వెల్గటూర్,జనవరి 17 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల శ్రీ పార్వతి కోటేశ్వర స్వామి ఆలయంలో మాస శివరాత్రి పురస్కరించు కొని శనివారం కోటేశ్వరస్వామికి పంచామృత అభిషేకం తోపాటు ప్రత్యేక పూజాల అనంతరం భక్తులకు వెల్గటూర్‌కు చెందిన రేణిగుంట జ్యోతి,ప్రసాద్ దంపతులు అన్నప్రసాదవితరణకార్యక్రమం నిర్వ హించారు.మాస శివరాత్రి సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులుగోదావరి పుణ్యస్నానాలు ఆచరించి కోటేశ్వర స్వామిని దర్శించు కున్నారు.కార్యక్రమం అనంతరం అన్నదాతలను ఆలయ కమిటి స్వామి వారి శేషవస్త్రంతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ పూదరి రమేష్, ధర్మకర్తలు గుమ్ముల వెంకటేష్, రాపాక కోటయ్య, బుద్దె రవి, ఆలయ అర్చకులు నాగరాజు శర్మ, సంజీవ్ శర్మ,అన్వేష్ శర్మ,కార్తీక్ శర్మ, క్లర్క్ రాజయ్య పాల్గొన్నారు.



## విద్యుత్ సమస్య ఉన్నచో
# నేరుగా సమాచారం ఇవ్వండి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్, జనవరి 17 :** విద్యుత్ సమస్యలు ఉన్నచో నేరుగా అధికారులకు సిబ్బం దికి సమాచారం ఇవ్వాలి అని ఎన్ పి డి సి ఎల్ మంథని ఏ డి ఈ.వెంకట్ నారాయణ కోరారు.శనివారం కమాన్ పూర్ మండల కేంద్రంలో ప్రజాబాట కార్యక్రమాన్ని ఏఈ అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించారు.తెలంగాణ ప్రభుత్వం క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో చేపట్టిన ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా, కమాన్‌పూర్ మండల కేంద్రంలోని పలు విద్యుత్ సమస్యలను మంథని ఏడి వెంకట నారాయణ ఆధ్వర్యంలో పరిశీలించారు.సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందిం చేందుకు సమస్యలు పరిష్కరించేందుకే ప్రజాబట్ట కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని వెంకట్ నారాయణ పేర్కొ న్నారు.ఈ కార్యక్రమంలో కమాన్‌పూర్ గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, ఉపసర్పంచ్ రఫిక్ సోహెల్, కమాన్‌పూర్ ఏఇ అశోక్, సిబ్బంది సత్యనారాయణ రావు, కృష్ణ, ఓదెలు, నాగరాజు మరియు వార్డు సభ్యులు పచ్చునూరి రాజ్ కుమార్, గుంజ పదుగు నవీన్, గొట్టే సరిత-సంపత్, నాయకులు గుర్రం లక్ష్మీమల్లు,తోట రాజ్ కుమార్,విద్యుత్ శాఖ సిబ్బంది,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మహారాష్ట్ర ప్రజలు ప్రజాస్వామ్యబద్ధ పాలన కోరుకున్నారు




**చురకలు విలేకరి,జగిత్యాల,జనవరి 17 :** మహారాష్ట్ర ప్రజలు ప్రజాస్వామ్యబద్ధ పాలన కోరుకున్నారని,అందుకే మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి పార్టీ అత్యధిక స్థానాల్లో విజయం సాధించిందని భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏసిఎస్.రాజు అన్నారు.మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి పార్టీ విజయం సాధించడం పట్ల శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలో భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏసిఎస్ రాజు మాట్లాడుతూ మహారాష్ట్ర ప్రజలు ప్రజాస్వామ్యబద్ధ పాలన కోరుకున్నారని,అందుకే మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి పార్టీకి పట్టం కట్టారని,ప్రధాని నరేంద్రమోడీ పాలనపై ప్రజలు నమ్మకంతో ఉన్నారని మరోసారి రుజువు అయిందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు పుప్పాల సత్యనారాయణ, అక్కినపల్లి కాశీనాథం,సింగం గంగాధర్, అరవ లక్ష్మి, శ్రీనివాస్, పోచమల్లు,దేవరాజం,దుబ్బరాజం,భూమన్న, గంగాధర్, చిలుక రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి మున్సిపాలిటీ రిజర్వేషన్ల ఖరారు



**చురకలు విలేకరి,మెట్‌పల్లి,జనవరి 17 :** మెట్‌పల్లి మున్సిపాలిటీ చైర్మన్, వార్డుల వారి రిజర్వేషన్లను అధికారులు ప్రకటించారు.పట్టణంలో 26వార్డులు ఉండగా, మున్సిపల్ చైర్మన్ పదవిని జనరల్ రిజర్వేషన్గా అధికారులు ప్రకటించారు.1,3,17,21,23వ వార్డులను జనరలక్కు, 2, 5, 6, 14, 15, 18, 24వ వార్డులను జనరల్ మహిళకు, 4వ వార్డును ఎస్సీ జనరల్కు, 13, 16, వార్డులను ఎస్సీ మహిళకు,7,9,12,25 వార్డులను బిసి మహిళకు,10,11, 19, 20,26 వార్డులను బిసి జనరలు,22వ వార్డును ఎస్టీ జనరల్‌కు కేటాయించారు.

## విజేతలకు బహుమతుల అందజేత



**చురకలు విలేకరి, మల్లాపూర్, జనవరి 17 :** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మల్లాపూర్ మండలంలోని మోగిలిపేట గ్రామ పంచాయతీ పాలక వర్గం ఆధ్వర్యంలో గ్రామ స్థాయి క్రికెట్, వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించగా శనివారం ముగిశాయి. ఈ సందర్భంగా గెలుపొందిన విజేతలకు బహుమతులను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణ రావు, మెట్ పల్లి సిఐ అనిల్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కొసన రాజు, సర్పంచ్ గోల్కొండ కళ, రమేష్, ఉప సర్పంచ్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు కలెక్టరేట్ కార్యాలయం ఎదుట వద్ద ధర్నా, నిరసన




**చురకలు విలేఖరి వీణవంక జనవరి 17 :** కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా, ఈనెల 19వ తేదీన కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలని జిల్లా వ్యాప్త జీపు జాత, శనివారం వీణవంక మండల కేంద్రానికి చేరుకోగా మండల కన్వీనర్ సిఐటియు పిల్లి రవి యాదవ్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సిఐటియు,రైతు, వ్యవసాయ కార్మిక,సంఘాల ఆధ్వర్యం లో,కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం, తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని,ఉపాధి హామీ చట్టం యధావిధిగా కొనసాగించాలని, విబిజి రాంజీ చట్టశీను ఉపసంహా రించుకోవాలని,విత్తన సవరణ బిల్లు, మరియు విద్యుత్తు సవరణ 2025 బిల్లు ఉపసంహరించాలని,నాలుగు ప్రధాన డిమాండ్లతో,దేశవ్యాప్త ఆందోళన పోరాటాలు చేస్తున్నమని,దానిలో భాగంగానే కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా రెండు రోజులపాటు జీపు జాత నిర్వహించి,కేంద్ర ప్రభుత్వ మోసాలను పెట్టుబడుదారులకు కొమ్ముగాసే కుట్రలను ప్రజల్లో చర్చ పెట్టి, చైతన్యం చేసేందుకు ఈ యాత్ర ఉపయోగ బడుతుందని,అలాగే ఈ నెల 19వ తేదీన అన్ని జిల్లాలో కలెక్టరేట్ కార్యాలయాల వద్ద ధర్నా నిరసనలు చేపడుతున్నామని ఇప్పటికైనా బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను మానుకొని,ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ ఆపివేయాలని, లేనట్లయితే,తగిన మూల్యం చెల్లించు కోవాల్సి వస్తుందని సూచించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సుంకరి సంపత్, సిఐటియూ అనుబంధ సంఘాల నాయకులు,మర్రి రవీందర్,మహంకాళి కొమరయ్య,తడిగొప్పుల రాజయ్య, మంత్రి రవి,డి వెంకటేష్,డి.శంకర్, యార రమేష్, రాజేష్,తదితర కార్మికులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన జిల్లా అధ్యక్షులు ఎండీ అయూబ్



**చురకలు ప్రతినిధి,వరంగల్ జనవరి 17 :** వరంగల్ నగరంలోని 41వ డివిజన్ పరిధిలో ఇందిరమ్మ పథకం లబ్ధిదారు శైదాది బేగం నివాసాన్ని వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎండీ అయూబ్ ముగ్గు పోసి శుభారంభం చేశారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయూబ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పాలన సాగిస్తోందని తెలిపారు. హౌసింగ్ మినిస్టర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కృషితో ఇందిరమ్మ వంటి గృహ నిర్మాణ పథకాలు వేగంగా అమలవుతున్నాయని పేర్కొన్నారు, పేదల పక్షపాతి మంత్రి కొండా సురేఖ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి అందే విధంగా నిరంతరం కృషి చేస్తున్నారని అయూబ్ తెలిపారు. ప్రజల జీవితాల్లో భద్రత, గౌరవం, అభివృద్ధి తీసుకురావడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు.



# ఫార్మసీలో డాక్టరేట్ అందుకున్న సబ్బితం గ్రామస్థుడు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 17 :** పెద్దపల్లి మండలం సబ్బితం గ్రామానికి చెందిన పులిపాక శంకరయ్య ఫార్మసీ విభాగంలో డాక్టరేట్ అందుకున్నారు. పంజాబ్ లోని లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ నుండి డాక్టర్ ఆశిష్ సుత్తీ, డాక్టర్ ఎం.రవికుమార్ పర్య వేక్షణలో అయన సమర్పించిన పరిశోధనాత్మక గ్రంథం దెవలప్‌మెంట్, ఆప్టిమైజేషన్, క్యారెక్టరైజేషన్ ఆఫ్ నానో ఫార్ములేషన్స్ ఆఫ్ ఆల్పినియా మ్యూటికా అండ్ ట్రేడ్‌స్కాంటియా స్పాథేసియా యాంటీ-డయాబెటిక్ యాక్టివిటీకి గానూ పురస్కారం లభించింది. యూనివర్సిటీ 12 వ స్నాతకోత్సవంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ అశోక్ కుమార్ మిట్టల్ చేతుల మీదుగా శంకరయ్య డాక్టరేట్ అందుకున్నారు. పేద కుటుంబానికి చెందిన పులిపాక మధునమ్మ- నర్సయ్య దంపతుల కుమారుడైన శంకరయ్య పదవ తరగతి వరకు పెద్దపల్లి ఇండియన్ మిషన్ సెకండరీ పాఠశాల,ఇంటర్మీడియట్ పెద్దపల్లి ప్రభుత్వ కళాశాలలో, తర్వాత హైదరాబాదులోని సుల్తాన్ ఉల్ ఉలూమ్ కళాశాలాలో బిఫార్మసీ, వరంగల్ లోని వాగ్దేవి ఫార్మసీ కాలేజీలో ఎంఫార్మసీ పూర్తి చేశారు. ప్రస్తుతం హైదరాబాదులోని ప్రయివేటు కళాశాల లో అధ్యాపకుడిగా పని చేస్తున్నారు. శంకరయ్యకు డాక్టరేట్ పురస్కారం లభించడం పట్ల మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# క్రీడలు శారీరకంగా ఉల్లాసాన్ని ఇస్తాయి

**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జనవరి 17 :** తిమ్మాపూర్ మండలం పొలంపల్లిలో గ్రామస్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం పొలంపల్లి గ్రామం లో గ్రామస్థాయి క్రికెట్ పోటీలను సర్పంచ్ గుంటి లావణ్య ప్రారంభిం చారు. ఇరు జట్ల ఆటగాళ్ల పరిచయం అనంతరం టాస్ నిర్వహించారు. క్రీడలు ఆరోగ్యానికి మేలు చేస్తాయని, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఆటలపై దృష్టి పెట్టాలని ఆమె సూచించారు. గ్రామ యువ క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు,క్రీడా కారులు గ్రామస్థులు యువకులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షునిగా దేశిని రాజేశం ఎన్నిక



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 16 :** తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు మరియు టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీ దుదిల్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొద్ద బాలాజీ ఆధ్వర్యంలో అడవి శ్రీరాంపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన శాఖ అధ్యక్షుడిగా దేశిని రాజేశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమాన్ పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, ముత్తారం మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు వాజీదు పాషా, గ్రామ సర్పంచ్ అన్నపూర్ణ ఉపేందర్, ఉప సర్పంచ్ అనవేనా హరిత తిరుపతి, వార్డు సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు యూత్ కాంగ్రెస్ నాయకుల సమక్షంలో ఈ ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, నూతన అధ్యక్షుడు దేశిని రాజేశ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేయాలని, గ్రామంలో కాంగ్రెస్‌ను మరింత బలపడేలా చేయాలని సూచించారు.

## పాత బస్టాండులో మూత్రశాలల నిర్మాణానికి స్థలపరిశీలన



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 17 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో పబ్లిక్ మూత్రశాలలను ఏర్పాటు చేసేందుకు సర్పంచ్ ఎలగందుల నర్సింలు ఇవాళ రూపకల్పన చేశారు.. ప్రజల అవసరాల నిమిత్తం మూత్రశాలలను నిర్మించడం జరుగుతుందని అందుకోసం సంబంధిత భూమిని చదును చేయడం జరిగిందని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా మూత్రశాలలో లేకపోవడంతో దుకాణదారులకు, మహిళలకు, పురుషులకు ఇబ్బందులు ఎదురయ్యాయని అందుకోసం మూత్రశాలలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయనతోపాటు టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎడ్ల సందీప్, ప్రముఖ కాంట్రాక్టర్ రాధారపు శంకర్, వార్డు సభ్యులు ఉన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి



**చురకలు విలేకరి,మెట్‌పల్లి,జనవరి 17 :** మెట్ పల్లి మండల ఆత్మకూరు గ్రామంలో సంక్రాంతి వేడుకలను పురస్కరించుకొని మున్నాభాయ్ హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2 రోజుల నుంచి జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్లో శనివారం ముగిసింది. ఈ టోర్నమెంట్లో 10 జట్లు ఉత్సాహంగా పోటీలో పాల్గొనగా ఆత్మకూర్ గ్రామానికి చెందిన అజయ్ టీం విజయం సాధించగా, రన్నర్ గా ఇండియన్ స్టార్ యూత్ టీం నిలిచింది. ఈ టోర్నమెంట్కు మెట్ పల్లి సీఐ అనిల్,ఎస్ఐ కిరణ్ కుమార్ హజరై యువతను అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలు, డ్రగ్స్కు దూరం ఉండాలని,క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం పెంపొందుతుందన్నారు. టోర్నమెంట్ నిర్వహకులను సీఐ అనిల్,ఎస్ఐ కిరణ్ క్కుమార్లు అభినందించారు.

# ఘనంగా తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు

**-మున్సిపల్ ఎన్నికల్లో టీఆర్పీ జెండా ఎగరవేస్తాం**
**-జిల్లా అధ్యక్షుడు కాసిపేట ఉదయ్**




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 17 :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు శనివారం అత్యంత ఘనంగా జరిగాయి. జిల్లా అధ్యక్షుడు కాసిపేట ఉదయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. తొలుత పెద్దపల్లి మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేసిన పార్టీ శ్రేణులు,అనంతరం స్వచ్ఛంద రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అద్యక్షుడు అకాసిపేట ఉదయ్ మాట్లాడుతూ రక్తం దానం చేయడం అంటే మరొకరికి ప్రాణదానం చేయడంతో సమాన మని,తమ నాయకుడి పుట్టినరోజున ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం గర్వకారణమని పేర్కొన్నారు. అనంతరం పెద్దపల్లి బస్టాండ్ కూడలిలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద పార్టీ నాయకులు,కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా ఈ సందర్భంగా నూతన నియామకాలను ప్రకటించారు .పెద్దపల్లి మండల అధ్యక్షుడిగా మెరుగు చందర్‌ను,ధర్మారం మండల యువజన అధ్యక్షుడిగా నెరువడ్ల నరేష్‌ను నియమించారు. అలాగే ఇతర పార్టీల నుంచి వచ్చిన పలువురు మహిళలకు కాసిపేట ఉదయ్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం లో కాసిపేట ఉదయ్ మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జెండాను ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. టీఆర్పీ ప్రధానంగా బీసీల హక్కుల కోసం ఆవిర్భవించిన పార్టీ అని, రాబోయే ఎన్నికల్లో బీసీ అభ్యర్థులను నిలబెట్టి భారీ మెజారిటీతో గెలిపించు కుంటామని స్పష్టం చేశారు. ప్రజలు ఆలోచించి రాబోయే రోజుల్లో టీఆర్పీ పార్టీకి పట్టం కట్టాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఆర్పీ మండల,పట్టణ అధ్యక్షులు,నాయకులు కార్యకర్తలు మరియు మల్లన్న అభిమానులు పాల్గొన్నారు.

# అక్రమంగా విద్యుత్ వాడకం...చోద్యం చూస్తున్న సెస్ అధికారులు







**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 17 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని లక్ష్మి కేశవ పెరుమండ్ల గుట్ట దగ్గర గల ఓ విద్యుత్ ట్రాన్స ఫార్మర్‌కు యాదేచ్ఛగా అక్రమ విద్యుత్ వినియోగించు కుంటూ ఓ వ్యక్తి గత కొంతకాలంగా బండరాళ్లు పేల్చడం కోసం వినియోగిస్తున్నాడు. అతని వద్ద లంచం తీసుకుంటున్న స్థానిక విద్యుత్ సిబ్బంది సెస్ అధికారులు అటువైపు చూసి కూడా చూడనట్లు వ్యవహారి స్తున్నారనే ఆరోపనలున్నాయి. ప్రతిరోజూ ఇట్టి అక్రమ విద్యుత్ వాడకం సుమారు సంవత్సర కాలం నుండి యేదేచ్ఛగా నడుస్తుంది. ఈ తతంగం అంతా కూడా సెస్ సిబ్బంది కనుసన్నల్లో నడుస్తుందని జోరుగా ప్రచారం నడుస్తుంది. అక్రమ విద్యుత్ వాడకం వల్ల చుట్టూ పక్కల గల వ్యవసాయ బోర్‌మోటార్‌లకు లోడ్ అధికంగా పడడంతో తరచూ కాలిపోతు న్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆక్రమ విద్యుత్ వాడకం వల్ల ఒక వైపు రైతులు మరో వైపు సెస్ సంస్థలక్షల్లో నష్టపోతుండగా ఆక్రమ విద్యుత్‌వాడాకాన్నిప్రోత్సహిస్తూ నెలనెల లంచం తీసుకుంటున్న సెస్‌అదికారులు ఆక్రమ విద్యుత్ వాడుకుంటున్న బండరాళ్ళ వ్యాపారి జేబులు నింపు కుంటున్నాడు,ఇప్పటికైనా సెస్ అధికారులు స్పందించి అక్రమ విద్యుత్ వాడాకాన్ని ప్రోత్సహిస్తూ లంచం తీసుకుంటున్న సెస్ సిబ్బందిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని ఆక్రమంగా విద్యుత్ వాడుతున్న వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకొని ఆక్రమ కనెక్షన్ తొలగించాలని రైతులు కోరుతున్నారు.

**సెస్ ఏ ఈ పృథ్వీరాజ్ వివరణ**

బండరాళ్లను పేల్చడం కోసం ఓ వ్యక్తి అక్రమ విద్యుత్ వాడుతున్నట్టు తనకు కూడ తెలిసిందని సెస్ ఏ ఈ పృథ్వీరాజ్ వివరణ ఇచ్చారు. ఎంతటి వారినైనా వదిలిపెట్టము వారి వివరాలు తెలుసుకొని జరిమానా విధిస్తామన్నారు అంతేకాకుండా అక్రమంగా విద్యుత్తును వాడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అక్రమ విద్యుత్ కనెక్షన్ ను కట్ చేసి విద్యుత్ సామాగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు సెస్ ఏ ఈ పృథ్వీరాజ్ తెలిపారు.

# సీఎం కప్పు ర్యాలీని ప్రారంభించిన తహసిల్దార్



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 17 :** అంతర్గాం తహసిల్దార్ తూము రవీందర్ పటేల్ సీఎం కప్పు జ్యోతి ప్రజ్వాలను వెలిగించి, ర్యాలీని ప్రారంభించారు. పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మండల కేంద్రంలో సీఎం కప్పు కు స్వాగతం పలికి జ్యోతి ప్రజ్వలన చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఆదేశానుసారము రాష్ట్రం లో సి.ఎం కప్ 2025 టార్చ్ ర్యాలి 2 వ ఎడిషన్ కార్యక్రమము పెద్దపల్లి జిల్లా రామగుండము నియోజక వర్గము హెడ్ క్వార్టర్లో రామగుండం శాషనసభ్యులు ప్రారంబించి అంతర్గాం మండలముకు పంపిచగా అంతర్గాం మండలములో అంతర్గాం తహసిల్దార్ తూము రవీందర్ పటేల్ అద్వర్యంలో ఇట్టి టార్చ్ ని వెలిగించి ర్యాలిని కొనసాగించారు. ఈ కార్యక్రమం టిటిఎస్ ప్రభుత్వ పాఠశాల నుండి ప్రారంబమై అంతర్గాం చౌరస్తా వరకు ర్యాలి నిర్వహించారు,. మొదటగా అంతర్గాం తహసిల్దార్ తూము రవీందర్ పటేల్ జ్యోతిని వెలిగించి ర్యలిని ప్రారంబించారు. ఈ సందర్భంగా అంతర్గం తహసిల్దార్ మాట్లాడుతూ 44 క్రిడాంశాలను గ్రామా స్థాయిలో , మండల స్థాయిలో , నియోజక వర్గ స్థాయిలో , జిల్లా స్థాయిలో తర్వాత ఫైనల్ గా రాష్ట్ర స్థాయిలో నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం అంతర్గాం చౌరస్తాలో ర్యాలి ముగించి పాలకుర్తి, ధర్మారం, జూలపల్లి, ఎలిగేడు మండలాలకు ఇట్టి టార్చ్ ర్యాలీని జిల్లా క్రిడాధికారి సురేష్ కు అప్పగించారు. అలాగే ఈ క్రీడ విభాగంలో ఏ అంశాలు ఉంటాయో తెలుపుతూ

**44 క్రీడాంశాల వివరములు:**

గ్రామ స్థాయి క్రీడలు17 -- 22 జనవరి 2026 (6 రోజులు) మండల / యు ఎల్ బి ఎస్ క్రీడల28 -- 31 జనవరి 2026 (4 రోజులు) అసెంబ్లీ స్థాయిక్రీడలు 3 -- 5 పిబ్రవరి 2026 (3 రోజులు),జిల్లా స్థాయి క్రీడలు9 -- 12 పిబ్రవరి 2026 (4 రోజులు),రాష్ట్ర స్థాయి క్రీడలు20 -- 23 పిబ్రవరి 2026 (4 రోజులు జరుగుతాయని తూము రవీందర్ పటేల్ తహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తూము అంతర్గాం తహసిల్దార్ రవీందర్ పటేల్,ఎంపీడీవో తిరుపతి ఎంపీఓ బైరవేణు మాధవ్,గిరిధవార్లు సంకేడ శ్రీమన్,గుంట రమేష్, అంతర్గాం సర్పంచ్ ఆంగోత్ రవి నాయక్, పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ శోభ,వివిధ క్రీడ సంఘల అధ్యక్ష,కార్యదర్శులు, మండలంలోని అన్ని పాఠశాలల అధ్యాపకులు, విద్యార్థులు,యువకులు గరిమెళ్ళ సాయికుమార్,ప్రణీత్ గౌడ్, తాజా,మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# జగిత్యాల మున్సిపాలిటీ రిజర్వేషన్ ఖరారు

**-జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ పదవి బిసి మహిళ**




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 17 :** జగిత్యాల మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించి మున్సిపల్ చైర్పర్సన్ పదవికి బిసి మహిళకు కేటాయించినట్లు వివిధ వార్డుల రిజర్వేషన్లను అధికారులు ప్రకటించారు. జగిత్యాల మున్సిపాలిటీలోని 50 వార్డుల్లో 94,800 ఓటర్లు ఉండగా, రిజర్వేషన్ల వివరాలు ఇలా ఉన్నాయి. 3, 7, 8, 12, 20, 22, 34, 38, 39, 43, 48, 49 జనరల్ కు కేటాయించగా, 2, 9, 13, 15, 21, 23, 26, 27, 28, 29, 44, 45, 50 వార్డులను జనరల్ మహిళలకు, 1, 4, 5, 6, 10, 17, 18, 31, 41, 47 బీసీ జనరల్ కు, 19, 24, 25, 30, 33, 35, 36, 37, 40, 46లను బీసీ మహిళలుకు, 16, 42వ ఎస్సీ జనరల్ కు కేటాయించగా, 14, 32 వార్డులను ఎస్సీ మహిళలకు కేటాయించారు. 11వ వార్డును ఎస్టీ జనరల్ కు కేటాయించినట్లు అధికారులు వెల్లడించారు.

# అక్షరాభ్యాసం అన్నప్రాసన



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 17 :** కమాన్ పూర్ మండలం సిదిపల్లె గ్రామంలో అక్షరాభ్యాసం మరియు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. సిదిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడి సెంటర్ లో పోషణ అభియాన్ అక్షరాభ్యాస కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బంగారు కళ్యాణి ,ఉపసర్పంచ్ సర్పంచ్ కొత్తపల్లి సతీష్,అంగన్వా టీచర్ లక్ష్మి,ఏఎన్ఎం శ్రీలత, ఆశ వర్కర్ శ్రీలత అలాగే సిద్దిపల్లి ప్రాథమిక పాఠశాల ప్రిన్సిపాల్ తో స్కూల్ సమస్యల గురించి విచారించి స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

# గ్రామంలోని సమస్యలు పరిష్కరిస్తా



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్,జనవరి 17 :** జూలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో పేర్కపోయిన సమస్యలను పరిష్కరిస్తా అని గ్రామ సర్పంచ్ పోల్ దాసరి వనిత సాయికుమార్ అన్నారు. శనివారం కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో శనివారం గ్రామ సర్పంచ్ పోలుదాసరి వనిత సాయికుమార్ ఆధ్వర్యంలో "గ్రామ సభ "నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో త్రాగునీటి సమస్య లేకుండా చూస్తా నని పేర్కొన్నారు. మురికి కాలువలు ఎప్పటికప్పుడు చెత్తాచెదాలని తొలగించేలా చర్యలు తీసుకుంటానని అన్నారు. ఈ గ్రామసభలో ఉప సర్పంచ్ గడ్డం రాజ మహేందర్, పంచాయతీ కార్యదర్శి అంబటి శంకర్ ,వార్డు సభ్యులు, గ్రామస్థాయి సిబ్బంది కారోబార్ బర్ల భూమయ్య,ఆశ కార్యకర్తలు వివో ఏలు అంగన్వాడి టీచర్లు రాజకీయ నాయకులు గ్రామ ప్రజలు మహిళలు అందరూ పాల్గొనడం జరిగింది.

# కాకా వెంకటస్వామి సేవలు అమోఘం

**-క్రీడాకారులను ప్రోత్సహించడం హర్షనీయం : రాష్ట్ర మంత్రులు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 17 :** విశాఖ ట్రస్ట్ ద్వారా క్రీడాకారులను ప్రోత్సహించడం హర్షనీయమని రాష్ట్ర మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు..కాకా వెంకటస్వామి స్మారక ఇంటర్ డిస్ట్రిక్ట్ ౹20 క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ముగియగా ముఖ్య అతిథులుగా మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మంత్రి వివేక్ వెంకటస్వామి పొన్నం ప్రభాకర్ పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఎమ్మెల్యే నవీన్ కుమార్ యాదవ్ కరీంనగర్ క్రికెట్ అసోసియేషన్ సభ్యులు హెచ్ సి ఏ సభ్యులు పాల్గొనడం జరిగింది.తెలంగాణ క్రికెట్ అభివృద్ధికి విశేష సేవలందించిన దివంగత మహానేత కాకా వెంకటస్వామి స్మృతికి అంకితంగా నిర్వహించిన కాకా వెంకటస్వామి మెమోరియల్ ఇంటర్ డిస్ట్రిక్ట్ టి 20 క్రికెట్ టోర్నమెంట్ రాష్ట్ర స్థాయిలో ఘన విజయాన్ని సాధించింది.డిసెంబర్ 22 నుంచి జనవరి 17 వరకు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జిల్లా స్థాయిలో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో రాష్ట్రంలోని అన్ని జిల్లాల జట్లు పాల్గొనగా, క్రికెట్ అభిమానుల నుంచి విశేష స్పందన లభించింది.మొత్తం 500 మంది క్రీడాకారులు, 105 మ్యాచ్‌లు ఈ టోర్నమెంట్ ప్రత్యేకతగా నిలిచాయి.హైదరాబాద్ జింఖానా మైదానంలో నిర్వహించిన ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగి, నిజామాబాద్ జట్టు విజేతగా, ఖమ్మం జట్టు రన్నరప్‌గా నిలిచింది.

**విజేతలకు బహుమతులుగా**

నిజామాబాద్ జట్టుకు -- రూ.5,00,000 ఖమ్మం జట్టుకు -- రూ.3,00,000 మూడవ స్థానానికి -- రూ.1,00,000 నాలుగవ స్థానానికి -- రూ.1,00,000 నగదు బహుమతులు అందజేశారు.

ఈ సందర్భంగా అతిథులు విజేతలైన నిజామాబాద్ జట్టుకు ట్రోఫీని అందజేసి అభినందించారు.వక్తలు మాట్లాడుతూ, కాకా వెంకటస్వామి క్రీడల అభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలకు అనుగుణంగానే ఈ టోర్నమెంట్‌ను నిర్వహించామని తెలిపారు.ఇలాంటి క్రీడా పోటీలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు.ఈ సందర్భంగా పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ,తన తాతగారు కాకా వెంకటస్వామి , తండ్రి చూపిన మార్గంలోనే ముందుకు సాగుతూ, విశాఖ చారిటబుల్ ట్రస్ట్, విశాఖ ఇండస్ట్రీస్ ద్వారా ప్రతి సంవత్సరం ఇలాంటి క్రికెట్ టోర్నమెంట్లు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.

**మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ,**

కాకా వెంకటస్వామి ఆదేశాల మేరకు అప్పట్లో హైదరాబాద్ క్రికెట్ స్టేడియం నిర్మాణానికి సుమారు రూ.4.5 కోట్లు అందించిన విషయాన్ని గుర్తుచేశారు.ఈ టోర్నమెంట్‌ను విజయ వంతంగా నిర్వహించిన హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

**మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ,**

కాకా వెంకటస్వామి స్ఫూర్తితోనే ఉమ్మడి జిల్లాలో పని చేస్తున్నామని పేర్కొన్నారు.

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ,**

విశాఖ ఇండస్ట్రీస్ ద్వారా ఇలాంటి టోర్నమెంట్లు నిర్వహిస్తున్నందుకు నిర్వాహకులను అభినందిస్తూ, మహిళల కోసం కూడా ఇలాంటి క్రికెట్ టోర్న మెంట్లు నిర్వహించాలని సూచించారు. దీనికి స్పందించిన మంత్రి వివేక్ వెంకటస్వామి మహిళలు–పురుషులు అనే తేడా లేకుండా క్రీడలకుపూర్తి ప్రో త్సాహం అందిస్తామని స్పష్టం చేశారు.

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,**

గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులకు బస్సు, భోజనం వంటి అన్ని సదుపాయాలు కల్పించి టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు.

తెలంగాణలో అవసరమైన చోట్ల క్రికెట్ స్టేడియాల నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

**ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మాట్లాడుతూ,**

యువతను క్రీడల వైపు ప్రోత్సహించడంలో మంత్రి వివేక్ వెంకటస్వామి పాత్ర అభినందనీయమని అన్నారు.

కాకా వెంకటస్వామి స్మృతికి అర్థవంతమైన రీతిలో నిర్వహించిన ఈ టోర్నమెంట్ రాష్ట్ర స్థాయిలో ఘన విజయాన్ని సాధించిందని నిర్వాహకులు తెలిపారు.

# అభివృద్ధి సంక్షేమంపై బీజేపీ బిఆర్ఎస్ చర్చకు సిద్ధమా?

**-బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలు అవినీతికి కేరాఫ్ అడ్రస్**

**-సవాల్ విసిరి.. ఘాటుగా విమర్శించిన సుడా ఛైర్మన్ నరేందర్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్, జనవరి 17 :** కరీంనగర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో బిజేపీ బీఆర్ఎస్ లు చేసిన అభివృద్ధి తక్కువ ప్రచార ఆర్భాటం ప్రజా ధనం దుర్వినియోగం ఎక్కువ అని,ఆ రెండు పార్టీలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి విమర్శిం చారు.కరీంనగర్‌లో బిజేపీ, బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అంటూ ఆయన సవాల్ విసిరారు. ప్రజా కోర్టులో కరీంనగర్ కు ఎవరేం చేశారో చర్చించే దమ్ముందా అని ఆయన ప్రశ్నించారు.కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్,మాజీ మంత్రి, స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌లు కరీంనగర్ కు పదేళ్లలో ఏం చేశారో చెప్పాలని సుడా ఛైర్మన్ నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్‌కు సోషల్ మీడియాలో పబ్లిసిటీ, మీడియా లో బ్రేకింగుల కోసం సంచలన వ్యాఖ్య లు తప్ప ఏమీ చేతకావడం లేదని అన్నారు. కరీంనగర్ లో ఎంపీగా రెండు సార్లు గెలిచి కేంద్రమంత్రిగా ఉండి ఏం చేశారో చెప్పాలని అన్నారు. కేంద్రంలో బిజేపీ అధికారంలో ఉందని, అదనంగా కరీంనగర్ కు తెచ్చింది, ఇచ్చింది ఏంటో చెప్పాలని అన్నారు. మోదీ మెచ్చుకున్నంత మాత్రాన కరీంనగర్‌కు ఏం తెచ్చారని ప్రశ్నించారు.కేంద్రం నుంచి ఒక్క ప్రాజెక్టు,యువత కోసం ఉపాధి కల్పించే విషయంలో బండి సంజయ్ విఫలం అయ్యారని అన్నారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ పనులన్నీ నాసిరకంగా,పద్ధతి,ప్లాన్ లేకుండా చేశారని,ఐదు లక్షల జనాభాకు సరిపడా రోడ్లే లేవని,పెద్దరోడ్లను కుదించారని అన్నారు.పదేళ్లలో బిజేపీ, బీఆర్ఎస్ లు ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చేయలేదని అన్నారు. కరీంనగర్ సుందరీకరణ పేరుతో ఉన్నదానికంటే పెంచి జంక్షన్లకు కోట్ల రూపాలు ఖర్చు పెట్టి ప్రజాధనం దుర్వినియోగం చేశారని అన్నారు.మున్సిపల్ లో 20 కోట్ల సాధారణ నిధులు, సుడా ద్వారా 20 కోట్లతో అంతర్గత రోడ్లు డ్రైనేజీలు నిర్మించామని తెలిపారు. డ్రైనేజీలకు, రోడ్ల పునరుద్ధరణకు కోట్ల రూపాయలు ఖర్చు పెడుతుంటే.. కాంగ్రెస్ ఏమీ చేయలేదని ఎలా అంటారని ఆయన ప్రశ్నించారు. పదేళ్లలో కరీంనగర్ లో ఒక్క వర్షానికే రోడ్లు మునిగాయని, ప్రధాన రహదారులన్నీ బ్లాక్ అయ్యాయని అన్నారు. వర్షం నీళ్లు నిలిచే డేంజర్ స్పాట్ల దగ్గర పది కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ఆర్టీసీ వర్క్ షాప్, టూటౌన్ పోలీస్ స్టేషన్, రాంనగర్ బస్‌స్టాప్ వద్ద నీళ్లు నిలవ కుండా కల్వర్టుల నిర్మాణం చేపడుతు న్నామని తెలిపారు.బీఆర్ఎస్ హయాం లో చేసిన అవినీతికి అడ్డుకట్ట వేశామని ,ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడం లేదని అన్నారు.నగర బ్యూటిఫికేషన్ విషయంలో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.బ్యూటిఫికేషన్‌లో కరీంనగర్ నంబర్ వన్ ఉండేలా చేస్తామన్నారు. ప్రజల్లోకి సంక్షేమ పథకాలు

**-కార్పోరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్**

గత రెండేళ్లుగా ప్రభుత్వం అమలు పరస్తున్న రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్తు ఇందిరమ్మ ఇండ్లు ఉచిత బస్సు లాంటి సంక్షేమ పథకాల ను పొందుతున్న లబ్ధి దారుల వద్దకు వెళ్లి మద్దతు కోరుతామని రాబోయే రోజుల్లో ఇంకా ఎన్నో పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చి ఓటు అడుగు తామని అన్నారు.ఈ సమావేశంలో అర్బన్ బ్యాంక్ ఛైర్మన్ కర్ర రాజశేఖర్, ఎండి తాజ్,పిట్టల రవీందర్,కుర్ర పోచయ్య,మాసూమ్ ఖాన్,కిరణ్ రెడ్డి,ముల్కల యోన, బషీర్, భారీ,ఖలీల్, సుదర్శన్,తోట అంజయ్య పాల్గొన్నారు.

## విద్యార్థులకు 'అరైవ్ అలైవ్ అవగాహన పోటీలు

**-ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ఘనంగా బహుమతుల ప్రధానోత్సవం**



**చురకలు ప్రతినిధి,కరీంనగర్,జనవరి 17 :** ప్రజల్లో ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కల్పించి, రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా నిర్వహిస్తున్న 'అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో విద్యార్థులకు ప్రత్యేక పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమం గురించి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కరీం ఉల్లాఖాన్ గారు మాట్లాడుతూ, రోడ్డు భద్రతపై చిన్నతనం నుండే అవగాహన ఉండాలనే ఉద్దేశంతో వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 200 మంది విద్యార్థులకు వ్యాసరచన మరియు రంగోలి (ముగ్గుల) పోటీలు నిర్వహించినట్లు తెలిపారు.రోడ్డు భద్రత అంశంపై వ్యాసరచన మరియు ట్రాఫిక్ సిగ్నల్స్, నిబంధనలను ప్రతిబింబించేలా రంగోలి పోటీలు నిర్వహించారు. నగరంలోని వివిధ పాఠశాలల నుండి సుమారు 200 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలను ఎంపిక చేసి, వారికి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులు ట్రాఫిక్ నియమాలను పాటించడమే కాకుండా, తమ తల్లిదండ్రులకు మరియు ఇరుగుపొరుగు వారికి కూడా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని కోరారు. 'అరైవ్ అలైవ్ణ కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాద రహిత సమాజాన్ని నిర్మించడమే పోలీసుల లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ విభాగం సిబ్బంది, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కష్టపడేవారికే కాంగ్రెస్లో పదవులు

**-కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్**



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్ జనవరి 17 :** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాలకు సరైన అవకాశాలు లభిస్తున్నాయని, యూత్ కాంగ్రెస్ లో గతంలో పని చేసిన నేతలకు మంచి లభించాయని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ హాల్ లో శనివారం స్థానిక యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లూరి రాహుల్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జెక్కిడి శివచరణ్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ.. యువజన కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కీలక పాత్ర పోషిస్తుందని, మున్సిపల్, స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీకి కష్టపడి పని చేస్తేనే పదవులు వస్తాయని, అధిష్టానం గుర్తిస్తుందని అన్నారు. అంతకుముందు పట్టణంలో యూత్ కాంగ్రెస్ నేతలు బైక్ ర్యాలీతో రాష్ట్ర నేతలకు ఘన స్వాగతం పలికారు, అనంతరం రాజీవ్ గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇంచార్జ్ రోషిణి, ఉపాధ్యక్షుడు థామస్, జిల్లా ఇంచార్జి జవహర్, జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్,5 మండలాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పాల్గొన్నారు.

### హుజురాబాద్ మున్సిపాలిటీలో..

# రిజరేషన్లు ఖరారు.. ఇక ఓట్ల యుద్ధమే...

**-మున్సిపల్ చైర్మన్ ఎస్సి మహిళకు.. ముప్పై వార్డుల రిజర్వేషన్లు ఖరారు**

**-గెలుపు గుర్రాల కోసం ప్రారంభమైన అన్వేషణ**





**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్)**

వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ స్థానం ఎస్సి మహిళకు రిజర్వు అయింది. అలాగే 30 వార్డుల రిజర్వేషన్లు కూడా శనివారం సాయంత్రం నిర్ణయించారు. 1 జనరల్ మహిళ, 2 బిసి మహిళ, 3 జనరల్, 4 జనరల్ మహిళ, 5 ఎస్సి మహిళ, 6 ఎస్సి, 7 ఎస్సి, 8 జనరల్ మహిళ, 9 ఎస్సి, 10 ఎస్సి మహిళా, 11 బిసి, 12 జనరల్, 13 జనరల్ మహిళ, 14 బిసి, 15 ఎస్టీ, 16 జనరల్ మహిళ, 17 జనరల్, 18 జనరల్ మహిళ, 19 జనరల్, 20 జనరల్ మహిళ, 21 బిసి, 22 బిసి మహిళ, 23 జనరల్ మహిళ, 24 జనరల్, 25 బిసి మహిళ, 26 జనరల్, 27 బిసి మహిళ, 28 బిసి, 29 జనరల్, 30 ఎస్సి మహిళకు రిజర్వేషన్ గా ప్రకటించారు. రేపోమాపో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. ఓ వారం రోజులు నామినేషన్ల పర్వం, మరో పదిరోజులు ప్రచారం ఫిబ్రవరి రెండోవారం లోపు ఎన్నిక పూర్తి చేయాలనే తలంపుతో ఎన్నికల సంఘం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఎన్నికలు పార్టీ గుర్తులతో జరగనుండడంతో ప్రధాన రాజకీయ పక్షాలు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. ఎస్సి స్థానాల్లో బలమైన అభ్యర్థులను నిలపాలని, అవసరమైతే ఏకగ్రీవానికి ప్రయత్నం చేయాలని భావిస్తున్నారు.గెలుపు గుర్రాలకోసం,అంగబలం, అభ్యర్థులకోసం పార్టీలు అన్వేషణ ప్రారంభించాయి.మరికొందరు వైస్ చైర్మన్ కోసం కూడా ఆశతో ఉన్నారు. కొందరు మాజీ కౌన్సిలర్లకు, ఆశావహులకు రిజర్వేషన్ అనుకూలంగా రాకపోవడంతో మరో వార్డు నుండి బరిలో నిలవాలని భావిస్తున్నారు. కొన్ని వార్డుల్లో ఒకే పార్టీ నుండి ఇద్దరు టికెట్లు ఆశిస్తున్నారు. అధిష్టానాలు ఆశీస్సులు ఎవరికి ఉంటాయన్నది ప్రశ్నర్థకంగా మారింది.మొన్నటిదాకా పల్లెల్లో గ్రామపంచాయతీ ఎన్నికల పండగ జరగ్గా..తాజాగా పట్టణాల్లో మున్సిపల్ ఎన్నికల పండగ సందడి కనిపించనుంది.

**ఆశావహులు వీరేనా?**

హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ స్థానానికి బిఆర్ఎస్ నుండి ఎస్సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ కుమార్తె బండ సింధుజ, బి ఆర్ ఎస్ యువనేత మొలుగు పూర్ణచందర్ సతీమణి మొలుగు సృజన, కొండ్ర నరేష్ సతీమణి జీవిత, మారేపల్లి సుశీల బరిలో ఉండే అవకాశం ఉంది. సృజన,జీవిత,సుశీల మొన్నటి పాలక వర్గంలో కౌన్సిలర్ గా పనిచేసారు. మరోనేత ముక్క రమేష్,తొగరు సదానందం కూడా తమ కుటుంబ సభ్యులకు టికెట్ ఆశిస్తున్నట్లు తెలుస్తోంది.అలాగే కాంగ్రెస్ నుండి యేముల పుష్పలత,సందమల్ల బాబు, సందమల్ల నరేష్,సొల్లు బాబు,సొల్లు దశరథం,బండ నవీన్ తదితరులు టికెట్లు ఆశిస్తున్నట్లు సమాచారం. అలాగే బిజెపి నుండి పోతుల సంజీవ్, తూర్పాటి రాజు తమ కుటుంబ సభ్యుల కు టికెట్లు ఆశిస్తున్నట్లు తెలుస్తోంది.

# హుజురాబాద్ కేంద్రంగా... “పివి జిల్లా”ను ప్రకటించండి

**-హుజురాబాద్లో ప్రారంభమైన రిలే దీక్షలు**




**చురకలు ప్రతినిధి, హుజురాబాద్ జనవరి 17 :** హుజురాబాద్ కేంద్రంగా మాజీ ప్రధాని, భారతరత్న దివంగత పివి నరసింహారావు పేరుతో జిల్లాను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం ప్రజా సంఘాలు, పివి జిల్లా సాధన కమిటీ జె ఏ సి ఆధ్వర్యంలో స్థానిక పట్టణంలో రిలే దీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అంబేద్కర్ కూడలి వద్ద జె ఏ సి ఆధ్వర్యంలో ప్రజా సంఘాల నేతలు ఆందోళన నిర్వహించారు. రిలే దీక్షల్లో పలు సంఘాల నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జె ఏ సి నేతలు భీమోజు సదానందం, పల్కల ఈశ్వర్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ.. గతంలోనే హుజురాబాద్ కేంద్రంగా జిల్లాను ఏర్పాటు చేయాల్సిఉందని, కానీ నాడు అన్యాయం జరిగిందన్నారు. జిల్లా ఏర్పాటుకు సంబంధించి అన్ని రకాల అర్హతలు హుజురాబాద్ కు ఉన్నాయని అన్నారు. నాడు ఆర్థిక సంస్కరణలతో దేశాభివృద్ధికి కృషి చేసిన పివి స్వగ్రామం వంగర కావడం అందరికి గర్వకారణమని, అయన పేరుతో జిల్లా ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. హుజురాబాద్, సైదాపూర్, భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్, ఇల్లందకుంట, జమ్మికుంట, వీణవంక, టేకుమట్ల, మొగుళ్లపల్లి, శంకరపట్నం మండలాలతో జిల్లా ఏర్పాటు చేయాలని, జిల్లా ఏర్పాటుకు కావలిసిన భౌగోళిక స్థితిగతులు, జనాభా, వనరులు అన్ని ఉన్నాయని, కేసి క్యాంపులో ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు సంబంధించి ప్రభుత్వ భూములు కూడా ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పునర్విభజన చేసేందుకు ప్రయత్నం చేస్తోందని, ఇప్పటికైనా హుజురాబాద్ పివి జిల్లా ఏర్పాటు చేయాలని అన్నారు. పివి జిల్లా ఏర్పాటుకు అన్ని వర్గాల ప్రజలు, వ్యాపారులు, రాజకీయ పార్టీల నేతలు కలిసిరావాలని, ఇప్పుడు జిల్లా సాధించుకోకపోతే రాబోయే తరాలకు నష్టం చేసినట్లవుతుంది, హుజురాబాద్ ప్రాధాన్యత తగ్గుతుందని, అభివృద్ధిలో వెనుకబడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బండ శ్రీనివాస్, చింత శ్రీనివాస్, చందుపట్ల జనార్ధన్, వేల్పుల రత్నం, పులి జగన్నాథం, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు పాటించండి

**-పెగడపల్లి ఎస్ఐ కిరణ్ కుమార్**



**చురకలు విలేఖరి పెగడపల్లి, జనవరి 17 :** రోడ్డు ప్రమాదాల నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పెగడపల్లి ఎస్ఐ కిరణ్ కుమార్ కోరారు.జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని ఏడుమోటల పల్లి గ్రామంలో పెగడపల్లి ఎస్ఐ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ కిరణ్ కుమార్ మాట్లాడుతూ...రోడ్డు ప్రమాదాలను నివారించడానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అతివేగంతో వాహనాలను నడపొద్దని, సెల్ఫోన్ డ్రైవింగ్ చేయొద్దని,ద్విచక్ర వాహనాలను నడిపేటప్పుడు హెల్మెట్ను ధరించాలని వాహన చోదకులకు ఎస్ఐ సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మ్యాక శ్రీవాణి - సుధాకర్ రెడ్డి, వార్డు సభ్యులు నగావత్ దివ్య, ఎనగంటి శిరీష, పెంజర్ల మల్లేశ్వరి, నగావత్ లక్ష్మణ్ నాయక్, చిలువేరి వనిత, నగావత్ జీవన్ నాయక్, గ్రామ ప్రజలు, యువత పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ గృహాలు



**-నిరుపేదలకు ఇందిరమ్మ గృహాలు అందించడమే లక్ష్యం**

**-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 17 :** ఇందిరమ్మ ఇండ్లతో పేదలకర సాకారం అవుతుందని రానున్న రోజుల్లో ప్రతి ఒక్క నిరుపేదకు ఇల్లు అందిస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు శనివారం మున్సిపల్ పరిధిలోని ఒకటవ వార్డు సుగుంపల్లిలో నూతనంగా మంజూరైన ఇందిరమ్మ లబ్ధిదారుల ముగ్గులు పోసే కార్యక్రమానికి హాజరై నూతన ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇండ్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ఆదుకుంటామన్నారు. ఎంతమంది ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేసుకుంటే అంతమందికి మంజూరు చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజురమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ గాజుల లక్ష్మీ రాజమల్లు, మాజీ సింగిల్ విండో చైర్మన్ శ్రీగి రి శ్రీనివాస్, రైతు సెల్ మండల అధ్యక్షులు పన్నాల రామన్న, మాజీ మున్సిపల్ వైస్ చైర్పర్సన్ బిరుదు సమతా కృష్ణ, ఉట్ల వరప్రసాద్, వేగోళం అబ్బయ్య గౌడ్, దున్నపోతుల రాజయ్య, చింతల రాజు, ఉస్తేం గణేష్, హౌసింగ్, మున్సిపల్ ఏఈ నవ్య, రాజ్ కుమార్ రవి మాజీ ఎంపీటీసీ సురేష్ ,ఉట్ల ప్రదీప్,తొర్రికొండప్రభాకర్, ఈర్ల శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

### లాటరీ పద్ధతి ద్వారా

# మహిళా రిజర్వేషన్ వార్డులు ఖరారు




**- జిల్లా కలెక్టర్ డాక్టర్ పమేలా సత్పతి**

**చురకలు ప్రతినిధి కరీంనగర్, జనవరి 17 :** లాటరీ పద్ధతి ద్వారా జిల్లాలోని 3 మున్సిపాలిటీలు, కరీం నగర్ కార్పొరేషన్‌కు మహిళా రిజర్వేషన్ వార్డులు ఖరారు చేసినట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు.ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు మున్సిపల్ వార్డులలో మహిళ రిజర్వేషన్ ఖరారు చేసే ప్రక్రియను శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు మున్సిపల్ వార్డులలో మహిళలకు రిజర్వేషన్ కేటాయింపు ప్రక్రియ పారదర్శకంగా లాటరీ పద్ధతి ద్వారా పూర్తి చేయడం జరిగిందని అన్నారు.ప్రతి మున్సిపాలిటీకి సంబంధించి వార్డుల వారీగా రిజర్వేషన్ స్థితిగతులను తెలుపుతూ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చొప్ప దండి హుజురాబాద్ జమ్మికుంట మున్సిపాలిటీలలో,కరీంనగర్ కార్పొరేషన్‌లో వార్డుల వారిగా కేటాయించిన రిజర్వేషన్ వివరాలను తెలుపుతూ లాటరీ పద్ధతి ద్వారా ఎస్టీ, ఎస్సీ,బీసీ,జనరల్ వారీగా మహిళలకు కేటాయించే వార్డులను లాటరీ పద్ధతిలో ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫోల్ దేశాయ్, రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.